ప్రజాశక్తి
గురువారం 6 ఏప్రిల్ 2023 | 8 పేజీలు





ప్రకాశం | బాపట్ల

భారత్ బచావో..బిజెపి హటావో

ప్రచార యాత్రను జయప్రదం చేయండి

వామపక్ష నేతల పిలుపు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14వ తేదీ నుండి 'భారత్ బచావో..బిజెపి హటావో' నినాదంతో నిర్వహించే దేశవ్యాప్త ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం నేతలు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల బిజెపి పాలనలో దేశం పెద్దఎత్తున నష్టపోయిందన్నారు. దేశంలోని సంపదనంత కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. అదానీ, అంబానీ ఆస్తులు గణనీయంగా పెరిగాయని, దేశ సంపదను కొల్లగొడుతున్న దొంగలకు బిజెపి అండగా నిలుస్తూ, వారిని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. శ్రీరాముని శోభాయాత్రలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన కనీస నిధులు కూడా ఇవ్వకుండా తీరని ద్రోహం చేస్తోందన్నారు. అమరావతికి శంకుస్థాపన చేసి.. నేడు రాష్ట్రానికి రాజధాని ఏమిటో చెప్పకుండా రాష్ట్ర ప్రజల మనోభావాలతో దోబూచులాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరానికి నిధులు ఇవ్వడం లేదని, కడప ఉక్కు ఊసే లేదని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి సిద్ధం చేశారని, రైల్వే జోన్ ఊసే లేదని చెప్పారు. రాష్ట్రానికి ఇంత తీరని ద్రోహం చేస్తుంటే ముఖ్యమంత్రి నోరు మెదపటం లేదని దుయ్యబట్టారు. టిడిపి, జనసేనలు కూడా వైసిపి బాటలోనే బిజెపి మద్దతు కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30 వరకు జరిగే రాజకీయ ప్రచార యాత్రను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రధాని ▶ 2లో



జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

▶ మెయిన్ 6లో

ప్రచార యాత్రను జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలతో దేశం వెనక్కి నడుస్తోందన్నారు. ప్రపంచ దేశాలలో భారత్ సిగ్గుపడేలా దళితులపై, మైనార్టీలపై దాడులు హత్యాకాండలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి.. ప్రచార యాత్రను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంత దుర్భాగ్యస్థితి నెలకొందన్నారు. 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రంలోని బిజెపిని మెడలు వంచుతానని ప్రగల్భాలు పలికిన పలికిన జగన్ నేడు బిజెపి ముందు సాష్టాంగ పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు అభినందనీయం: డిఎస్‌పి శ్రీకాంత్

ప్రజాశక్తి-చీరాల

పేదలకు చేయూతను అందించేందుకు చీరాల పీపుల్స్ ట్రామా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కిమ్స్ సూపర్ మల్టీ స్పెషాలిటీ నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు మందులు పంపిణీ చేయడం అభినందనీయమని డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని దేవాంగపురి పంచాయతీ కృపానగర్ ఎస్‌టి కాలనీలో నిర్వహించిన విజేత మెగా మెడికల్ క్యాంపులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు తమ వంతు సహకారాన్ని అందించే దిశగా క్యాంపులు నిర్వహించి వారికి చేయూతను అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ క్యాంపులో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మాజీ వార్డు మెంబర్ కొచ్చెర దేవా, కె రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ఎస్‌కే నాగూర్‌బాబు, డాక్టర్ సిహెచ్ కార్తీక్, డాక్టర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి బాబూజీ, ఫౌండర్ చైర్మన్ నాగండ్ల శివరామకృష్ణ, కార్యదర్శి వై సుమన్‌రాజు తదితరులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న డిఎస్‌పి శ్రీకాంత్

Order 21 Rule 37 of C.P.C. Notice

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 101/2022
O.S.No. 242/2021

రాయవరపు వెంకట రావు ... DHR / వాది

వర్సెస్

నిమ్మకాయల శేషారావు ...JDR / ప్రతివాది

టు,
నిమ్మకాయల శేషారావు, తండ్రి **చెంచయ్య,**
బేల్‌దారి మేస్త్రీ, డోరు నెం. 6-32,
కె.బిట్రగుంట గ్రామం మరియు పోస్టు,
జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

DHR / వాది, పై నెంబరు E.P.లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను మీరు కాలయాపన చేస్తూ తీసుకోనందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా E.P. నోటీసు పంపవలసినదిగా కోర్టు వారు ఆర్డరు చేస్తూ పై E.Pను తేది: 10-04-2023 న వాయిదా వేసినారు. ఆ తేదీన మీరు ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గానీ,మీ ప్లీడరు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

"కోర్టు వారి ఆదేశానుసారంగా"

షేక్.షంషుద్దీన్
షేక్. దర్గా సలీమా
న్యాయవాదులు, కందుకూరు.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 4555 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer,
...Plaintiff

And

Smt.Narayana Madhavi,
...Defendant

To
Smt.Narayana Madhavi,D/o.MangaReddy, Aged about 42 Years, Occ: Business, R/o. H.No.5-389, Ravi Anjayanalu Street, Beside: Old Tasty Hotel Lane, Kurnool Road, Ongole-523001. &
Shop No.8, Chima Kurthi eye Hospital Compley, Kurnool Road, Ongole-523001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.3,52,348-70ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 11-04-2023.

In case of your failure to attend before the Court on 11-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ పాదర్తి శేషగిరిరావు, తండ్రి: రామయ్య, నివాసం: మార్కాపురం గ్రామ నివాసి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయు పబ్లిక్ నోటీసు.

నా యొక్క క్లయింట్‌ను..... మేడం సత్యనారాయణ, తండ్రి: కాశయ్య, ఇమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తి, తండ్రి: రమణయ్య కలిసి 15-07-2021వ తేదీన మార్కాపురం మండలం చింతగుంట్ల గ్రామ పరిధిలోని సర్వే నెం: 570బి/2లో ఎ॥ 4.05 సెం॥, సర్వే నెం: 570/1లో ఎ॥ 4.06 సెం॥ వెరసి ఎ॥ 8.11 సెం॥లు రాయప్రోలు మాధవి, భర్త: రా.జశేఖర్ దగ్గర రిజిష్టర్ విక్రయ దస్తావేజులు పొంది ఉన్నారు. దరిమిలా రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెం: 570బి/2బి-1లో ఎ॥ 1.34 సెం॥ ఇమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తికి, సర్వే నెం: 570బి/2బి-2లో ఎ॥ 1.34 సెం॥లు మా క్లయింట్ పాదర్తి శేషగిరిరావుకు, సర్వే నెం: 570బి/2బి-3లో ఎ॥ 1.35 సెం॥లు మేడం సత్యనారాయణకు, సర్వే నెం: 571/1ఎలో ఎ॥ 1.35 సెం॥ ఇమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తికి, సర్వే నెం: 571/1బిలో ఎ॥ 1.35 సెం॥లు మా క్లయింట్ పాదర్తి శేషగిరిరావుకు, సర్వే నెం: 571/1సిలో ఎ॥ 1.36 సెంట॥లు మేడం సత్యనారాయణకు రెవెన్యూ రికార్డు ప్రకారం నమోదు చేయబడి ఉంది. వ్యవసాయేతర భూమిగా మార్కాపురం రెవెన్యూ డివిజన్ ఆఫీసులో చలానా కట్టి వ్యవసాయేతర భూమిగా నిర్ణయించబడినది. మా క్లయింట్ పాదర్తి శేషగిరిరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తి, మేడం సత్యనారాయణలు ముగ్గురు కలిసి ఇండ్ల ప్లాట్లుగా ఏర్పాటు చేసి ఇతరులకు విక్రయించి ముగ్గురు సమానంగా తీసుకొనుటకు నిర్ణయించుకొనడమైనది.

మా క్లయింట్‌తో పాటు ఒక భాగస్తుడైన మేడం సత్యనారాయణ మా క్లయింట్ పాదర్తి శేషగిరిరావుకు తెలియకుండా సదరు ఇండ్ల ప్లాట్లను దఫ దఫాల వారీగా విక్రయించి అగ్రిమెంటు చేసుకుని మా క్లయింట్‌కు చెల్లించవలసిన 1/3వ భాగం డబ్బు చెల్లించకుండా, మా క్లయింట్‌కు తెలియకుండా లావాదేవీలు జరుపుతున్నట్లు తెలిసింది. సదరు ఇండ్ల ప్లాట్లలో మా క్లయింట్‌కు 1/3వ భాగం ఉంది. మా క్లయింట్‌కు తెలియకుండా ఎవరైనా సదరు మేడం సత్యనారాయణ దగ్గర ఒప్పంద అగ్రిమెంటు పొందినయెడల సదరు ఒప్పందమునకు మా క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదనియును, ఇతరత్రా ఎవరైనా ఎలాంటి ఒప్పందం చేసుకున్న యెడల మా క్లయింట్ 1/3వ భాగంనకు ఎలాంటి హక్కు చెందబడదని యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
రాళ్లభండి శ్రీకృష్ణయ్య
అడ్వకేట్,మార్కాపురం.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.NO: 16/2017 IN
O.S.NO: 322/2016

BETWEEN:
పటాన్ బాజీఖాన్ ..D.H.R.

VS.

పటాన్ బాబు ఖాన్ (Died) & వగైరాలు..J.D.Rs.

పై నంబరు EP లో JDR అయిన పటాన్ బాబు ఖాన్ నుండి డిక్రీ బాకీ వసూలు నిమిత్తం EP దాఖలు చేయగ, సదరు EP పెండింగ్ లో వుండగా JDR అయిన పటాన్‌బాబు ఖాన్ చనిపోయినందున, దరిమిలా వారి వారసులకు కోర్టు ద్వారా సమనులు పంపగా, సమనులు తీసుకుని కోర్టుకు హాజరు కానందున వారిని శ్రీ కోర్టు వారు Exparte చేసి వేలముకు ఆర్డర్ వేసియున్నారు. JDRs తాలూకా షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు ది 25-04-2023 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు వేలము. వేయుదురు. కావున పాటలో పాల్గొనదలచినవారు శ్రీ కోర్టు వారు విధించు షరతులకు లోబడి వేలము పాటలో పాడు కొనవచ్చును. సదరు ఆస్తి పై ఎటువంటి అన్యాక్రాంతములు లేవు.

షెడ్యూలు

అయిటం నంబర్1: అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు1/2 షేర్ i.e., య.1-01 1/2 సెంట్స్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య.2-03 సెంట్లలో, R.S.NO: 321/4 - పావులూరు గ్రామ పంచాయతీలో ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లాలో యున్న ఈ దిగువ హద్దుల మధ్య ఉన్న భూమి

తూర్పు : కొమ్మారెడ్డి వెంకటేశ్వర్లు భూమి హద్దు - 393 లింకులు
దక్షిణము : బొట్టు ఆంజనేయులు భూమి హద్దు- 508 లింకులు
పడమర: వజ్రాల కృష్ణారెడ్డి భూమి హద్దు -449 లింకులు
ఉత్తరము : కొమ్మారెడ్డి చెంచిరెడ్డి భూమి హద్దు- 456 లింకులు

అయిటం నంబర్ 2 : అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు 1/2 షేర్ i.e., య.1-00 సెంట్స్ ఆఫ్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య.2-00 సెంట్లలో, R.S.NO: 305/12 A1 - పావులూరు గ్రామ పంచాయితీలో - ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా లో యున్న ఈ దిగువ హద్దుల మధ్య యున్న భూమి

తూర్పు : చందలూరు రోడ్డు హద్దు-315 లింకులు
దక్షిణము : సంకా పర్వతవర్ధనమ్మ భూమి హద్దు- 635 లింకులు
పడమర : మద్దులూరి ప్రసాద రావు భూమి హద్దు- 315 లింకులు
ఉత్తరము : భవనం నాగిరెడ్డి భూమి హద్దు-635 లింకులు

అయిటం నెంబర్ 3 : అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు 1/2 షేర్ i.e., య.1-27 1/2 సెంట్స్ ఆఫ్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య. 2-55 సెంట్లలో, R.S.NO: 340/1 - పావులూరు గ్రామ పంచాయతీలో ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా లో యున్న ఈ దిగువ హద్దుల మధ్య యున్నభూమి.

తూర్పు : గుమ్మడపు గోపాలరావు & ఇతరులు భూమి హద్దు
దక్షిణము : గుమ్మడపు గోపాలరావు భూమి హద్దు.
పడమర : గుమ్మడపు గోపాల రావు & ఇతరులు భూమి హద్దు
ఉత్తరము: పిచ్చిరెడ్డి భూమి హద్దు.

DHR విలువ: ఎకరం విలువ రూ. 5,00,000/- 3 అయిటంలు కలిపి రూ. 16,50,000/-

ఫీల్డ్ అసిస్టెంట్ విలువ
(అమీనా విలువ) ఒక్కొక్క అయిటం విలువ రూ. 2,00,000/-
3 అయిటంలు కలిపి రూ. 6,00,000/-
వేలము తేదీ :25-04-2023
ఫర్దర్ హియరింగ్ తేదీ: 02-05-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు
గోరంట్ల బసవయ్య(Cell no :9491921030)
సజ్జా శ్రీనివాసరావు (Cell no: 8125353695)
నీలి కస్తూరినాథ్ (Cell no: 9848099398)
పర్చూరు — **DHR** తరపు న్యాయవాదులు
తేదీ: **06-04-2023.** — చీరాల & పర్చూరు

బైక్ నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి



గాయపడ్డ గోసాల శివ

బైకుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అద్దంకి పట్టణ సమీపంలో రేణింగివరం రోడ్డులోని నల్లవాగు వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీకి చెందిన గోసాల శివ వ్యక్తిగత పనుల నిమిత్తం రేణింగివరం వెళ్లేందుకు అటువైపుగా పోతున్న ఓ వ్యక్తి బైకు ఎక్కాడు. వాహనదారుడు బైకును అతివేగంగా నడిపాడు. ఈ క్రమంలో బైకుపై వెనుక కూర్చుని ఉన్న శివ ప్రమాదవశాత్తు జారి పడడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదం

బయటమంజులూరు సర్పంచి కుమారుడికి గాయాలు

ప్రజాశక్తి-పంగులూరు

జాతీయ రహదారిపై, బయట మంజులూరు స్టేజి, హెరిటేజ్ డెయిరీ మధ్యలో బుధవారం రాత్రి 7 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, బయట మంజులూరు సర్పంచి కుమారుడుతో పాటు, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ నలుగురిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలు ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించినట్లు రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బయటమంజులూరు సర్పంచ్ చక్రవరం రుక్మిణి తిరుమలరాజు కుమారుడు ప్రసాదరాజు, మరో వ్యక్తి సాయి రాజులు ముప్పవరం నుంచి మోటార్ సైకిల్‌పై బయట మంజులూరు వస్తున్నారు. వీరి వెనుకనే కొండమంజులూరు గ్రామానికి చెందిన గుంజి గోపి, పల్లపు వెంకటకృష్ణ మరో మోటార్ బైక్‌పై వస్తున్నారు. జాతీయ రహదారిపై హెరిటేజ్ డెయిరీ దాటిన తరువాత వెనుక వస్తున్న బైకు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బైకులు మీద ఉన్నవారు కింద పడిపోయారు. నలుగురికీ గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులను అడిగి విషయాలను సేకరించారు. గాయపడిన నలుగురిలో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిసింది.



లేగదూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా అధికారి

పశువుల్లో కృత్రిమ గర్భధారణపై అవగాహన

ప్రజాశక్తి-రేపల్లె

పశువుల కత్రిమ గర్భధారణపై పశుపోషకులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంత రావు అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మండలం బేతపూడి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసి జాతీయ కత్రిమ గర్భధారణ, లేగ దూడల ప్రదర్శనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృత్రిమ గర్భం ద్వారా పుట్టిన లేగ దూడలను ప్రోత్సహించటానికి పశు పోషకులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ ద్వారా వందకి తొంభై శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉందని అన్నారు. జాతీయ ఉచిత కుటుంబ గర్భధారణ కార్యక్రమం నాలుగో విడత జరుగుతున్న నేపథ్యంలో ఏప్రిల్ నుంచి జులై 31 వరకు పశువులకు కృత్రిమ గర్భధారణ ఉచితంగా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ నరేంద్ర, మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి: ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఇంకొల్లు సినిమాహాలు సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆటో నగర్‌లో పర్యటించారు. ఇంకొల్లులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గంగవరంలో ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామానికి చెందిన ముస్లి మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ నబీ మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, మాజీ సర్పంచ్ డాక్టర్ బోడాల శ్యాంసుందర్, వలేరు మార్కు, బేతపూడి సురేష్, షేక్ రఫీ, వీరగంధం ఆంజనేయులు, గుంజి వెంకట్రావు, పి చంద్రశేఖర్, కరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం అద్దంకి పట్టణంలోని పోతురాజుగండిలో గల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కులమత భేదాలను, అస్పృశ్యతను విభేదిస్తూ జగ్జీవన్‌రామ్ పోరాట పటిమతో అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారన్నారు. శాసనసభ్యులు దగ్గర నుంచి మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా పనిచేసి ఆ పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తొలి మహిళా స్పీకర్‌గా ఒక దళిత మహిళా నేతను గౌరవించిన పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఎస్సీ యువత స్వయం ఉపాధి కోసం నాడు చంద్రబాబు ఇన్నోవాలు, జేసీబీలు, ఇతర వాహనాలు అందించి 'దళిత తేజం' నలుదిశలా విస్తరించామని పేర్కొన్నారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు మాట్లాడారు. రాష్ట్రంలో సైకో జగన్ పోవాలి సైకిల్ పాలన రావాలని నేతలు పేర్కొన్నారు.

రేపల్లె: మహనీయుల రాజకీయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దళితులు రాజ్యాధికార సాధనకు నడుంబిగించాలని జైభీమ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని, అభ్యుదయవాది, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు, రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబూరావు, నెరుసు వెంకటరావు, కారుమంచి జయప్రసాద్, చెరుకూరి లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: చుండూరు మండలం అలపాడు, వేమూరు మండలం వెల్లబాడు గ్రామాలలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని పురస్కరించుకొని గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణానికి ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాల్మన్‌రాజ్ శంకుస్థాపన చేశారు. వేమూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాన్నం సురేష్, యల్లమటి దాసు, లుక్కా గోపి, కూరేటి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.

భట్టిప్రోలు: మాజీ ఉపప్రధాని, బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు ఇందిరా కాలనీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బి రవిలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భట్టిప్రోలు టిడిపి కార్యాలయంలో నాయకులు టి సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు,



ఇంకొల్లులో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి లలితకుమారి, ఎంపిడిఓ చంద్రశేఖర్, నాయకులు మల్లేశ్వరరావు, సిబ్బంది జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

సంతమాగులూరు: సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత బాబు జగ్జీవన్‌రామ్ అని మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశం హాలులో, భారత దేశ మాజీ ఉప ప్రధానిబాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వలిఖాన్, శేఖర్, విజయ్‌బాబు పాల్గొన్నారు.

కర్లపాలెం: కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కేవీపీఎస్ నాయకులు కె శరత్ పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె శరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎం నాగులు, బి ఆదియ, ఎం వంశీ ఇతర దళిత సంఘాల నాయకులు ఎం ప్రసాద్, బి కిరణ్, ఎం భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: భారతదేశం గర్వించదగ్గ రాజకీయ నాయకులలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రముఖుడని పలువురు కొనియాడారు. జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం పంగులూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకటసుబ్బారావు, వైసీపీ నాయకులు గుడిపూడి రామారావు, నూతలపాటి వీర రాఘవులు, కార్యాలయ ఏవో తానికొండ రమేష్, సీనియర్ అసిస్టెంట్ కొర్రపాటి వేణుమాధవ్.. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత యువకులు పాలపర్తి ప్రతాప్, మనోజ్, అశోక్, సంధిపాగు రంగయ్య, తాతపూడి సతీష్, అట్లూరి ధర్మేంద్ర, సుప్రీం తదితరులు పాల్గొన్నారు.

చీరాల: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ముక్కోణం పార్క్ సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు లింగం జయరాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్ర రామారావు, విశ్రాంత ప్రధానచార్యులు డి నారపరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీరాల సిపిఎం కార్యదర్శి నూకతోటి బాబూరావు, పీవీ గోపాలరావు, పీ కొండయ్య, జీ ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సీపీఎం నాయకులు డి బాబూరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా తన సేవలను భారతదేశ ప్రజల కోసం, వెనకబడిన దళితుల కోసం ఈ కార్యక్రమంలో సీపీఎం, కెవిపిఎస్ ఇతర ప్రజాసంఘాల నేతలు వై కిషోర్, కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు, సిహెచ్ అగస్టిన్, ఎం సూర్యప్రకాశ్, కె మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండలంలో పలు కార్యక్రమాలలో బుధవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఐలవరం గ్రామంలో టిడిపి నాయకులు అనగాని ఏడుకొండలు తల్లి, అతని మామ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్దనే ఉన్న వారిని పరామర్శించి యోగ క్షేమాలు ఆడిగి తెలుసుకున్నారు. అలాగే టిడిపి నాయకులు ఉద్దంటి రవి కుమార్తె ఓణీల ఫంక్షన్‌లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల నాగరాజు, డోలా శివ కుమార్, దీపాల ప్రసాద్, వమనపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

'బార్' ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-రేపల్లె: 2023-24 సంవత్సరానికి రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కేశన వెంకట గోపాల రావు రేపల్లె పారా లీగల్ వాలంటీర్లు ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ ఎన్నికల్లో గోపాలరావు గెలుపు పట్ల హర్ష వ్యక్తం చేస్తూ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లు, చెన్ను నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, ఆలా మోషే, తహిర్‌అహ్మద్, నాగ రాజు, పాల్గొన్నారు.



బలంగా గాయపడిన లారీ డ్రైవరు

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

డ్రైవరు మృతి

ప్రజాశక్తి-జరుగుమల్లి

జాతీయ రహదారి కె బిట్రగుంట ప్లై ఓవరు ముందు శింగరాయకొండ వైపు నుంచి టంగుటూరు వైపు ఎపి27 డబ్ల్యు 5380 నంబరు గల ట్రాక్టరు, మరమ్మతులకు గురైన ఎపి 39 వి 9581 బొలెరోను ట్రాక్టరు వెనుక భాగాన కట్టుకొని వస్తోంది. వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న ఎపి39టిఏ 3247 నంబరు గల లారీ, బొలెరోను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టరు డ్రైవరు సూదనగుంట సురేష్(48) మృతి చెందాడు. బొలెరో డ్రైవరుకు బలమైన గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవరును హైవే మొబైల్ టీమ్ వారు హైవే అంబులెన్స్‌లో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని జరుగుమల్లి ఎస్ఐ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-భట్టిప్రోలు



లక్ష్మీకాంతం (ఫైల్)

ఆరోగ్యం సరిగా లేక బిపి, షుగర్‌తో బాధపడుతున్న ఓ మహిళ చెరువులో మునిగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం ఐలవరం గ్రామంలో చోటు చేసుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళ వారం రాత్రి గ్రామంలోని పైడమ్మ చెరువులోకి దిగింది. తెల్లవారాక సమీప గ్రామస్థులు చెరువు ఒడ్డున చెప్పులు ఉండటం, మృతదేహం బోర్లపడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయగా ఉద్దంటి లక్ష్మీకాంతం(55)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



విద్యార్థినులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న డాక్టర్ బాబూరావు, సుభాషిణి దంపతులు

పౌష్టికాహారంతో ఆరోగ్యం

డాక్టర్ ఐ బాబూరావు

ప్రజాశక్తి-చీరాల

పౌష్టికాహారంతో విద్యార్థులకు మంచి ఆరోగ్యం లభిస్తుందని, విద్యార్థులందరూ పౌష్టిక ఆహారం తీసుకుని బాగా చదువుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబూరావు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక సాయి ప్యాలెస్ సమీపంలో ఉన్న ప్రభుత్వ అనాథ బాలికల వసతి గృహంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. రోటరీ మరియు ఇన్నర్ వీల్ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడం జరిగిందని విద్యార్థులందరూ 10 పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు ఆయన వెంట ఇన్నర్‌వీల్ ప్రెసిడెంట్ సుభాషిణి, గుగ్గిలం లలిత కుమారి, పి నళిని, హాస్టల్ వార్డెన్ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం తహశీల్దారుగా కవిత

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం



తహశీల్దారుకు డిటి స్వాగతం

పిట్టలవానిపాలెం మండల తహశీల్దారుగా కవిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ చరణ్ ఆమెకు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. గతంలో ఈమె బాపట్లలో తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి సాధారణ బదిలీలలో పిట్టలవానిపాలెం మండలం వచ్చారు. విఆర్ఓలు, రెవెన్యూ శాఖ సిబ్బంది తహశీల్దారు కవితకు అభినందనలు తెలిపి పరిచయం చేసుకున్నారు.



డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఆ ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా బల్లికురవ మండల విద్యాశాఖాధికారి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావుకు యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. బల్లికురవ ఎంఈఓ వీరాఘవయ్యపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని యుటిఎఫ్ బాపట్ల కమిటీ కోరింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2022 నవంబరు ఎంఈవోపై విచారణ చేసి ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉపాధ్యాయులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆర్థికపరమైన ఆరోపణలు, నిధుల దుర్వినియోగం, ఉపాధ్యాయులను కించపరుస్తూ ఏకవచనంతో సంబోధిస్తూ నన్నెవరూ ఏమీ చేయలేరని అహంకార పూరితంగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో డిడిఓ ఖాతాలో అక్రమంగా నగదు డ్రా చేశారని తెలియజేసినా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓపై ఏ విధమైన చర్యలూ తీసుకోలేదన్నారు. ఎంఈఓపై చర్యలు తీసుకోకపోతే వారం రోజుల్లో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు డీఈవో ఒక వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు బాపట్ల జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, రవిబాబు, రామాంజనేయులు, బాపయ్య, రాజేష్ పాల్గొన్నారు.

డాక్టర్ నిటలాక్షేశ్వరరావుకు పురస్కారం

ప్రజాశక్తి-వేటపాలెం



కైవసం చేసుకున్న అవార్డులను చూపుతున్న నిటలాక్షేశ్వరరావు

తనకు ప్రతిష్టాత్మక వివేకానంద పురస్కారం-2022 లభించిందని మండలంలోని పందిళ్లపల్లి గ్రామం కొత్తనగర్‌కు చెందిన డాక్టర్ కె నిటలాక్షేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిసెర్చ్, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో అందించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తాను గత 16 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విద్యను బోధిస్తూ వివిధ కళాశాలల్లో వివిధ హోదాల్లో పనిచేశానని పేర్కొన్నారు. తాను వ్యవసాయం, వైద్య రంగాలలో మెషిన్ లెర్నింగ్, ఐవోటీ వంటి సాంకేతిక అంశాలపై చేసిన పరిశోధనలు అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురితమ య్యాయని, భారత ప్రభుత్వం వారు రెండు పేటెంట్‌లను గ్రాంట్ చేశారని తెలిపారు. ఈ అవార్డు వరకు తనకు స్పాన్సర్‌షిప్‌ను అందించిన మచ్చ నిరంజన్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన మాడిశెట్టి శంకరయ్య, బండ్ల బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పుత్రుడు నిటలాక్షేశ్వరరావుకు అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు సరస్వతీదేవి, కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. నిటలాక్షేశ్వర రావు తన డాక్టరేట్ పీహెచ్‌డీ విద్యను ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్నం నుంచి పూర్తి చేశారు. బీటెక్, ఎంటెక్‌లు కంప్యూట ర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో పూర్తి చేశారు. పందిళ్లపల్లి గ్రామంలో ఉన్నత సాంకేతిక విద్యాధికుడిగా పేరు గడించారు.

పేదల అభ్యున్నతికి సిఎం కృషి: మోపిదేవి

ప్రజాశక్తి-నిజాంపట్నం





నిజాంపట్నంలో వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న మోపిదేవి వెంకట రమణారావు, మార్టూరులో చెక్కు పంపిణీ చేస్తున్న ఆమంచి కృష్ణ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడు తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మోపిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళాభివృద్ధే ధ్యేయంగా మహిళలకు తోడబుట్టిన సోదరుడిగా, వృద్ధులకు కన్న కొడుకు లాగా ఆదరిస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ ఆసరాలో భాగంగా నిజాంపట్నం మండలానికి మూడో విడత 1,416 గ్రూపులకు 14,160 మంది సభ్యులకు గాను 13,66,22,524 రూపాయలను నేరుగా వారు ఎకౌంట్లోకి వేసి మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ చేయని విధంగా మన మండలానికి 300 కోట్ల 21 లక్షల రూపాయలను కేటాయించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ పార్టీకి రుణపడి ఉండాలని ఆ రుణం తీర్చుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ బొంత అర్జునరావు, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు ఉన్నవ వెంకటేశ్వర్లు, తోటకూర సుబ్బారావు, ఎంపిటీసీ నాజర్‌ఖాన్, తహశీల్దారు శిరీష, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఏపీఎం కృపాసాగర్, ఏరియా కోఆర్డినేటర్ ఉమాదేవి, ఎంపిటీసీలు, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు మహిళా సమాఖ్య సంఘం సీసీలు, యానిమేటర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని మాజీ శాసనసభ్యులు, వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం మార్టూరు తండా సమీపంలోని నూతన మార్కెట్ యార్డ్ గోడౌన్ భవనంలో 3వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ తో కలిసి ఆమంచి కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైఎస్సార్ ఆసరా పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా రూ.6,500 కోట్లు కేటాయించి పొదుపు గ్రూప్ మహిళల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మార్టూరు మండలంలో 1325 పొదుపు సంఘాలకు రూ.9.74 కోట్ల నిధులను రాజకీయాలకు అతీతంగా నేరుగా మహిళల ఖాతాలలో జమ చేశారని తెలిపారు. వైఎస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా ప్రస్తుతం రూ.2,750 ఇస్తుండగా వచ్చే ఏడాది రూ.3 వేలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామం అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, విద్య, వైద్యం, పిల్లల భవిష్యత్ గురించి అలోచించి వారికీ ఏమి కావాలో వాటిని నేరుగా వారికీ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆమంచి అన్నారు. ఇతర రాష్ట్రాలు గర్వించేలా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారన్నారు. నేడు ఆసరా ద్వారా అనేక లక్షల మంది మహిళలు స్వయం సహాయకులుగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మోసపు మాటలు నమ్మవద్దని ఆమంచి మహిళలకు సూచించారు. గతంలో పొదుపు గ్రూప్ మహిళలకు వడ్డీ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించి బలవంతంగా కట్టించినది వాస్తవం కాదా అని గుర్తు చేశారు. అవాస్తవాలు మాట్లాడుతున్నా టిడిపి నాయకులకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాబాయి, రాజానాయక్, ఎంపిపి భూక్యా శాంతిబాయి, బాబునాయక్ మాజీ పాల డెయిరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణకుమారి, ఏపియం జి రాజారత్నం, వైసిపి నాయకులు పఠాన్ కాలేషావలి, వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, గర్నెపూడి రవిచంద్, వినుకొండ సుధాకర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జాష్టి బాబు, దాసం హనుమంతరావు దాసరి నరేంద్రబాబు, జంపని వీరయ్య చౌదరి, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

వరికూటి కృషితో

మారనున్న వెస్ట్ కాలనీ రూపురేఖలు

రూ.కోటి నిధులతో అంతర్గత రోడ్ల అభివృద్ధి ● హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

ప్రజాశక్తి-టంగుటూరు



వెస్ట్ కాలనీ సచివాలయం ముందు సిసి రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న బీనీడి ఉదయ్ కుమార్, పుట్టా వెంకట్రావు



ప్రస్తుతం జేసీబీతో చదును చేసిన అంతర్గత రోడ్డు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులకు ఇదొక మంచి అవకాశంగా లభించింది. దీనిలో భాగంగా టంగుటూరు పంచాయతీ పరిధిలోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో గతేడాది నవంబర్ నెలలో జోరువాన, మోకాలి లోతు బురద రోడ్లపైనే అశోక్ బాబు గడప గడపకూ తిరిగి వెస్ట్ కాలనీ అధ్వాన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీ వాసులు చెప్పిన సమస్యలను క్షుణ్ణంగా విని అదే రోజు సాయంత్రం కాలనీలోనే ఓ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా కాలనీ అభివృద్ధికి ఇప్పుడిప్పుడే అడుగులు ముందుకు పడుతున్నాయి. 2008వ సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు కృషితో దేవదాయ శాఖ పరిధిలో ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు అప్పట్లో నివాసయోగ్యంగా మార్చి ప్లాట్లు వేశారు. జాతీయ రహదారికి అతి సమీపంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వెనుక వైపున 1350 పట్టాలతో టంగుటూరు పంచాయతీలోనే అతిపెద్దదిగా వెస్ట్ కాలనీ ఆవిర్భవించింది. ప్రస్తుతం కాలనీలో 2వేలకు పైగానే జనాభా నివాసం ఉంటున్నారు. అయితే కాలనీ ఏర్పడి 15 ఏళ్లు అవుతున్నప్పటికీ అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలోనే పదిహేనేళ్లుగా ఇక్కడి ప్రజలు జీవనం సాగిస్తున్నారు. రామతీర్థం మంచినీటిని కాలనీలో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్‌కు తరలించి పైపుల ద్వారా కాలనీకి తాగునీరు అందిస్తున్నారు. ఆ నీరు కూడా సక్రమంగా సరఫరా కాక ప్రజలు తాగునీటికి కూడా ఇక్కట్లు పడుతున్నారు. కాలనీలో అనర్హులకు అధికంగా పట్టాలు ఇచ్చారన్న ఫిర్యాదులు అధికారులకు అధికంగా వెళ్లడంతో 2014వ సంవత్సరంలో 1350 పట్టాలలో ఎవరు అర్హులు, అనర్హులు అని ఇంటింటి తనఖీని అధికారుల బృందం చేపట్టింది. అధికారుల తనిఖీల్లో కాలనీలో ఖాళీ ప్లాట్లు అధికంగా ఉన్నట్లు వెల్లడయ్యింది. పట్టాలు నిలుపుకోవడం కోసమే అక్కడక్కడా బేస్‌మెంట్ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన పరిశీలక బృందం 700 పట్టాలను అనర్హులుగా ప్రకటించి రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ఈ సమస్యపై జేసీ కోర్టులో కాలనీవాసులు ఇప్పటికీ పోరాడుతున్నారు. వెస్ట్ కాలనీ అభివృద్ధికి ఇదే అతిపెద్ద ఆటంకంగా మారింది. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలందరికీ ఓట్లు ఇతర వార్డులో ఉండడం కూడా వెస్ట్ కాలనీ అభివృద్ధికి మరో ప్రధాన సమస్యగా పరిణమించింది. వరికూటి పట్టుదలతో ప్రారంభమైన పనులు వరికూటి అశోక్‌బాబు కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా తిరిగి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాలనీపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం కాకముందే అశోక్‌బాబు వెస్ట్ కాలనీలో రెండు మూడు పర్యాయాలు పర్యటించారు. అక్కడ ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గడప గడపకూ కార్యక్రమం ద్వారా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అశోక్‌బాబు అధికారులను వెంటబెట్టుకొని జోరువానలో బురదమయంగా ఉన్న రోడ్లపైనే పర్యటించి పరిశీలించారు. ఇక్కడ సమస్యలను అధికారులు సైతం ప్రత్యక్షంగా గుర్తించేలా చేశారు. దీంతో వెస్ట్ కాలనీ ప్రజా జీవనం పట్ల మండల స్థాయి అధికారులలో సైతం కొంత కదలిక వచ్చినట్లయింది. పర్యటనలో ప్రజలకు తాను మాట ఇచ్చానని, వెస్ట్ కాలనీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు వరికూటి అశోక్‌బాబు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా కాలనీలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన సీసీ రోడ్డు నిర్మాణాన్ని కొంతమేర పూర్తి చేశారు. వెస్ట్ కాలనీ సీసీ రోడ్డును కొండపి ఆర్‌అండ్‌బీ రోడ్డుకు అనుసంధానం చేస్తేనే ప్రయోజనమని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎట్టకేలకు వెస్ట్ కాలనీలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి పనులు ప్రారంభం అవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.80 లక్షలతో అంతర్గత రోడ్ల అభివృద్ధి, వెస్ట్ కాలనీలో సచివాలయం ముందు ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా ఆధునీకరిస్తున్నారు. గతంలో మిగిలి ఉన్న ఉపాధి పథకం నిధులు రూ.16 లక్షలతో సచివాలయం ముందు సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి, ఇతర నిధులు మరో రూ.80 లక్షలతో కాలనీలోని అన్ని అంతర్గత రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు.

వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా బురదమయంగా ఉన్న అంతర్గత రోడ్లన్నింటినీ తొలుత చదును చేసి అన్ని రోడ్లనూ మరో 3 నెలలలోగా గ్రావెల్ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నట్లు వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు బుధవారం ప్రజాశక్తికి వివరించారు.

మహిళా సాధికారతే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ పాటికే ఎన్నికల హామీలు 98 శాతం అమలు చేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే రాష్ట్రం అభివృద్ధిలో ముందుంటుందన్నారు. సిఎం జగన్ అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మార్కాపురం మండలంలోని 825 పొదుపు సంఘాలకు రూ. 5,27,81,818 చెక్కులు అందజేశారు. తొలుత పొదుపు సంఘాల మహిళలు కొనుగోలు చేసిన ఏడు పొట్టేళ్ల యూనిట్లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అందజేశారు. పిఎంఎఫ్ఎంఇ ద్వారా కెనరా బ్యాంక్ సౌజన్యంతో సంఘాల మహిళలు ఏర్పాటు చేసుకున్న పిండి, కారం, రవ్వ తయారీ మిషన్లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎంపిడిఒ నరసింహులు, ఎపిఎం రమేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు చుట్ల జయమ్మ, సచివాలయాల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంపిటిసిలు శ్రీనివాస్‌రెడ్డి, వేమారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహమ్మద్ రఫీ, సిసి మనోకుమారి, ఎల్‌సి నాగభూషణం, విఒఎలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు. **సంతనూలపాడు రూరల్** : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు తెలిపారు. డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజక వర్గంలో మూడో విడత ఆసరా కింద రూ.9.66 కోట్లు డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుంపా. చెంచిరెడ్డి, ఎంపిపి బి. విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ , ఏరియా కో ఆర్డినేటర్ విజయమ్మ, ఎపిఎం బి సుధాకరరావు ఎంపిడిఒ రాఘవేంద్ర, వైస్‌ఎంపిపి రాగమ్మ, ఎఎంసి వైస్ చైర్మన్ పాండు రంగారావు పాల్గొన్నారు.


మార్కాపురంలో చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి


సంతనూతలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు


నిమ్జ్ భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

నిమ్జ్ భూములు పరిశీలన

ప్రజాశక్తి-పామూరు

నిమ్జ్ భూములను కనిగిరి ఆర్‌డిఒ అజయ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని బోడవాడ, అయ్యన్నకోట గ్రామాలలో గతంలో నిమ్జ్‌కు భూములు కేటాయించారు. అందులో భాగంగా రైతులు నిమ్జ్‌కు ఇచ్చిన భూములను ఆర్‌డిఒ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జ్వాలా నరసింహులు, విఆర్ఒ రఫీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పామూరు : ఆటో కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ తెలిపారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లిలో ఆటో యూనియన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంపాల రవీంద్రచౌదరి, కార్యదర్శిగా షేక్ మౌలాలి, కోశాధికారిగా బి. నరసింహులు, సభ్యులు పఠాన్ రసూల్, కాజామియా, మాలకొండయ్య, ఖాజారసూల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాశిం సాహెబ్, షేక్ అల్లాభక్షు, మహదేవయ్య పాల్గొన్నారు.

ఘనంగా హరిహరక్షేత్రం వార్షికోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

హరిహరక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకల్లో పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, నగరోత్సవం, శాంతికల్యాణం బుధవారం నిర్వహించారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మా నందేంద్ర స్వామి, వేద పండితుల పర్యవేక్షణలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దారాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, శచీదేవి దంపతులు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాదు, వైసిపి నాయకులు గోలి తిరుపతిరావు,కటారి శంకర్,బైరెడ్డి అరుణ, ట్రస్టు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సురేష్ దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు,శిద్దా సాయి బాబు దంపతులు, బొమ్మిశెటి సుబ్రహ్మణ్యం దంపతులు, శిద్దా పెదబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధీర్‌కుమార్,శిద్దా హనుమంతరావు, శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా సురేష్,శిద్దా బాలాజీ, శిద్దా పాండురంగారావు, మారం వెంకారెడ్డి, గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ గిరిబాబు, శ్రీలక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీనారాయణ, నూనే హేమసుందరం, బొమ్మిశెట్టి కిరణ్,జి శ్రీహరి, సిహెచ్. హనుమంతరావు, నూకల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలినేని దంపతులు



మాట్లాడుతున్న పిసి కేశవరావు

ఐక్య పోరాటాల ద్వారా

సమస్యలకు పరిష్కారం : సిఐటియు

ప్రజాశక్తి-కనిగిరి

ఐక్య పోరాటాల ద్వారా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి. కేశవరావు తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో మున్సిపల్ కార్మికులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ సమ్మెకాలంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు రూ.5లక్షల పరిహారం, రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. మట్టి ఖర్చులకు రూ. 25 వేలు ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఎస్‌కె.ఖాదర్‌వలి, సిహెచ్.ప్రసాద్, వెంకటరెడ్డి, ఎలీసా, దానియేల్, లక్ష్మయ్య పాల్గొన్నారు.


చిన్నారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని దంపతులు

బూచేపల్లి ఇంట బాలినేని దంపతులు

ప్రజాజవక్తి - చీమకుర్తి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ నివాసానికి రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి శచీదేవి దంపతులు,ఒంగోలు మేయర్ గంగాడ సుజాత బుధవారం విచ్చేశారు. రామతీర్థం తిరునాళ్లకు వెళ్తూ బూచేపల్లి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తేనీరు తాగి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. బూచేపల్లి వెంకాయమ్మ కుటుంబ సభ్యులతో కొద్ది సేపు పిచ్చాపాటిగా మాట్లాడారు.

అత్యాధునిక వైద్యసేవలే లక్ష్యం

- నేడు ఒంగోలులో ఆర్కిడ్ సంతాన సాఫల్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



జన్యుపరమైన సమస్యలతో గర్భం దాల్చని వారికి అత్యాధునిక వైద్య సదుపాయాలతో గర్భం దాల్చే సౌలభ్యం ఇక నుంచి ఒంగోలులో లభించనుంది. నగరంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ సింగు విజయ రాఘవరావు కుమార్తె, పయనీర్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యుడు డాక్టర్ ఎం. బ్రహ్మేశ్వరరావు సతీమణి డాక్టర్ సింధూర నేతృత్వంలో ఆర్కిడ్ వైద్యశాల పేరున సంతాన సాఫ్య కేంద్రం గురువారం ప్రారంభం కానుంది. 60 అడుగుల రోడ్డు విజయ హాస్పిటల్ ఎదురుగా నిర్మించిన ఈ వైద్యశాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు గురువారం ప్రారంభిం చనున్నారు. ప్రపంచస్థాయిలో ఆధు నాతనమైన ఎంబ్రియో కల్చర్ ఫ్రీజింగ్ లేబరేటరి సౌకర్యాన్ని తొలిసారిగా ఈ వైద్యశాలలో నెలకొల్పారు. ఈ లేబరేటరికి ప్రముఖ క్లినికల్ ఎంబ్రాలజిస్ట్ ఎల్. షంషీరాలి డైరక్టర్‌గా పర్యవేక్షిస్తారు. అయిదు రోజులలో పిండాన్ని గర్భా శయంలో ప్రవేశపెట్టే వెసులుబాటు కలుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ప్రధానంగా కేన్సర్ బారిన పడి కెమోథెరపీ వైద్యం పొందిన స్త్రీలలో తలెత్తే జన్యుపరమైన సమస్యలతో పాటు గర్భాశయ సమస్యల పరిష్కారానికి డాక్టర్ సింధూర వైద్య సేవలు అందించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయం బత్తూరులో పేరు గాంచిన జికెఎస్‌ఎం హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్, ఇన్‌ఫెర్టిలిటీ కన్సల్టెంట్, క్లినికల్ హెడ్‌గా డాక్టర్ సింధూర అపారమైన అనుభవం గడించారు. కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో ప్రముఖ ఇన్‌ఫెర్టిలిటీ వైద్యశాల సిఐఎంఎఆర్‌లో రీ ప్రొడక్ట్ మెడిసిన్ లో ఫెలోషిప్ సాధించారు. జర్మనీలో ఇన్ ఆర్ట్ రీప్రొడక్టివ్ మెడిసిన్‌లో ఫెలోషిప్ సాధించారు. అదేవిధంగా జర్మనీలో ఆర్ట్ రీ ప్రొడక్టివ్ మెడిసిన్‌లో డిప్లమో పొంది స్త్రీల జన్యుసమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందించిన అనుభవాన్ని డాక్టర్ సింధూర గడిచారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవికుమార్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -రేపల్లె

మండల పరిధిలోని పేటేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మి గుండె పాటెమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వైసిపి గ్రామ ఇన్‌ఛార్జి కనపర్తి రవికుమార్ తెలిపారు. చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరునాళ్లకు చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యమంలో గ్రామ సర్పంచి కనపర్తి వసుమతి, ఎంపిటిసి, దేవస్థాన కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి- మద్దిపాడు

పొగాకు గ్రేడింగ్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆర్ఎం లక్ష్మణరావు తెలిపారు. వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని ఆర్ఎం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు బేళ్లలో వ్యర్థాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేలం కేంద్రానికి బుధవారం 1,075 బేళ్లు అమ్మకానికి వచ్చాయి. అందులో 898 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 177 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.164, సరాసరి ధర రూ.181.32 పైసలు పలికింది.

వైసిపి నాయకుడు నాసరయ్య మృతి

ప్రజాశక్తి- దొనకొండ

మండల పరిధిలోని ఇండ్ల చెరువు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గుమ్మా నాసరయ్య (58) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వైసిపి తాళ్లూరు మండల ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర, దొనకొండ ఎంపిపి బొరిగొర్ల ఉషామురళీ, వైసిపి మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, దర్శి నగర పంచాయతీ కౌన్సిలర్ విసి.రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు నాసరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - టంగుటూరు

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 7 నుంచి ప్రారంభం కానున్న 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లవరపు రాఘవరెడ్డి, మెదరమెట్ల భరత్ రెడ్డి, ఏలూరి వంశీ కష్ణ, గుంతోటి శ్రీనివాసులు, తన్నీరు చిన్న వీరనారాయణ, కొమ్ము ప్రభుదాసు, కొమ్ము బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

'శిద్దా' నివాసంలో ప్రత్యేక పూజలు

చీమకుర్తి : హరిహరక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకల్లో విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్రస్వామికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు, యువపారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ శృతి దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి శిద్దా నివాసంలో విశేష పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల



మాట్లాడుతున్న మాలకొండయ్య

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు నాయ కుడు మాల కొండయ్య తెలిపారు. కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులకు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఢిల్లీలో నిర్వహించిన ర్యాలీలో లక్షలాది మంది ప్రజలు, వివిధ కార్మిక సంఘం నాయకులు పాల్గొని జయప్రదం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, కాకర్లనాగేశ్వరి, కొండపోగు జయమ్మ, పోగం చెన్నమ్మ, సింగనం తిరుపతయ్య, పలుకూరి అన్నపూర్ణ, యేసు పోగు మరియమ్మ, ఖండే బాలకష్ణ, జుటికే సురేష్, మరియమ్మ, మల్లెల రాణి, కుమ్మరి కుంట ఇశ్రాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లకు జగనన్న కిట్లు అందజేత

ప్రజాశక్తి-దర్శి



జగనన్న కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి, జడ్‌పిటిసి

గ్రామ సచివాలయ కన్వీనర్లు వైసిపి బలోపేతానికి కృషి చేయాలని తాళ్ళూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాస రావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద సచివా లయ కన్వీనర్లుకు జగనన్న కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ యాడిగ శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపిపి మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, గ్రామ సర్పంచి చార్లెస్ సర్జన్, సొసైటీ అధ్యక్షుడు శ్రీని వాసరెడ్డి, సర్పంచులు వలి, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు హనుమంతరావు, విష్ణు, కృష్ణ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితి

బ్రహ్మోత్సవాలకు 'గర్నెపూడి'

ప్రజాశక్తి-దర్శి



తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఈనెల 9,10తేదీల్లో ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్ఎ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ బ్రహోత్సవాలకు దర్శికి చెందిన గర్నెపూడి యేబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు సాహిత్యవేత్తలు , గ్రామస్తులు యేబును అభినందించారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



బొప్పాయి తోటను పరిశీలిస్తున్న అధికారులు

యర్రగొండపాలెం ప్రాంతంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, వర్షానికి ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సుమారు వంద ఎకరాల్లో అరటి, వంద ఎకరాల్లో బొప్పాయి తోటలు ఈదురు గాలులకు నేలకొరిగాయి. వై.కొత్తపల్లి, గంగపాలెం గ్రామాల్లో పంటలకు అధిక నష్టం వాటిల్లింది. పూత, పిందెలతో కళకలలాడుతున్న బొప్పాయి, అరటి తోటలు విరిగి పడ్డాయి. ఎకరానికి రూ. 50 నుంచి రూ. లక్ష మేరకు పంట నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పదించి నష్ట పరిహారం అందించి ఆదు కోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

దెబ్బతిన్న తోటలు పరిశీలన

ఈదురు గాలులు, వర్షానికి దెబ్బతిన్న బొప్పాయి, అరటి తోటలను ఉద్యాన శాఖాధికారి పి.ఆదిరెడ్డి బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నాయకుడు ఆదిమూర్తి మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ



నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

శింగరాయకొండ మండలం మూల గుంటపాడు పంచాయతీ పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌కు చెందిన యుటిఎఫ్ మండల నాయకుడు, విశ్రాంత ఉపాధ్యా యుడు వల్లభుని ఆదిమూర్తి (70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుడు సిపిఎం సీనియర్ నాయకుడు, దివంగత నాయుడు స్వాములు అల్లుడు. యుటిఎఫ్ జిల్లా నాయకులు జె. కేశవరాజు, ఎం.సురేష్, ఆనంద్ కుమార్ ,రెడ్డయ్య కష్ణకుమారి, చెంచు రామారావు, నాగేంద్రరావు, శ్రీనివాసులు రెడ్డి, విశ్రాంత ఎంఇఒ కోటపాటి నారాయణ, వివి. రమణారెడ్డి తదితరులు ఆదిమూర్తి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆదిమూర్తి కుమారుడు సాగర్‌ను పరా మర్శించారు. ఆదిమూర్తి భార్య రమాదేవి తన కుమార్తె కామాక్షి వద్ద ఆస్ట్రేలియా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆదిమూర్తి అంత్యక్రియలు శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మాజీ ఉపసర్పంచి లక్ష్మినారాయణ మృతి

ప్రజాశక్తి-మర్రిపూడి



నివాళులర్పిస్తున్న డాక్టర్ మాదాసి వెంకయ్య

మండల పరిధిలోని రామాయపాలెం గ్రామానికి మాజీ ఉప సర్పంచి ఎర్రమోతు లక్ష్మినారాయణ గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ప్రముఖ వైద్యులు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. లక్ష్మినారాయణకు నివాళులర్పించిన వారిలో చిమట సొసైటీ అధ్యక్షుడు మాకినేని వెంకట్రావు, వైసిపి మండల అధ్యక్షుడు బోధం రమణారెడ్డి, మర్రిపూడి సొసైటీ అధ్యక్షుడు బోగసముద్రం భాస్కర్ రెడ్డి, వైసిపి గ్రామ అధ్యక్షుడు చిలంకూరు చెన్నప నాయుడు, నాయకులు రమణయ్య, నాగయ్య, కోటేశ్వరరావు, పెట్లూరి బాలకోటి రెడ్డి, దేవరపల్లి వరుణ్ ఉన్నారు.

ఢిల్లీ ర్యాలీలో రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు



ర్యాలీలో పాల్గొన్న బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు

చలో ఢిల్లీ కార్యక్ర మంలో భాగంగా ఆల్ ఇండియా కిసాన్ సభ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాపట్ల జిల్లాకు చెందిన పలువురు రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని అంబేద్కర్ భవన్ నుంచి బయలుదేరిన ర్యాలీ, రామ్ లీలా మైదానం వరకూ సాగినట్లు బాపట్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు చరవాణి ద్వారా తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - పంగులూరు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

మండల పరిధిలోని ముప్ప వరం గ్రామంలో ఉమేష్‌చంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు బుధవారం ప్రారంభించారు. ఆటో యూనియన్ లోని 40 మంది సభ్యులు, గ్రామస్తుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ, బాపట్ల ఎస్‌సి వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రయాణికుల సంక్షేమం కోసం ఆటో యూనియన్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు దానియేలు, వైసిపి మండల రైతు సంఘం అధ్యక్షుడు తోట రామాంజనేయులు, ఎంపిటిసి పూసల గంగాధర్, ఆటో యూనియన్ నాయకులు జి .వెంకటేష్, ఆర్.గోపి, ఎన్.శ్రీను, కె.సురేష్, గ్రామపెద్దలు చంద్రగిరి వెంకటేశ్వర్లు, చిలుకూరి సుబ్బారావు, తాతా సుబ్బారావు, ఉదయగిరి హనుమంతరావు పాల్గొన్నారు.

ఆదర్శనేత బాబూజగ్జీవన్‌రామ్

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆదర్శనేత బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్‌పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో జగ్జీవన్‌రామ్ మంత్రిగా సుధీర్ఘకాలం సేవలందించినట్లు తెలిపారు. ఉపప్రధానిగా పనిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పిలు కె.నాగేశ్వరరావు, ఎస్‌వి. శ్రీధర్‌రావు, అశోక్‌బాబు, ఎస్‌బి డిఎస్‌పి బి.మరి యదాసు, వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి సిఐ పి.దేవప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **టంగుటూరు :** భారతదేశ తొలి ఉప ప్రధానిగా ప్రజలకు అనేక సేవలు చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబూజగ్జీవన్‌రామ్ అని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట్రావు, వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, మల్లవరపు రాఘవరెడ్డి, చక్కా రాజేశ్వరరావు, తొట్టెంపూడి చిన్న ఆదెయ్య, తొట్టెంపూడి సురేష్ బాబు, కొమ్ము ప్రభుదాసు, దుగ్గిరాల పేర్రాజు, కొమ్ము బుజ్జి పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో...

టంగుటూరు : బాబూజగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మద్దిరాల మమత, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, చిరుమళ్ళ శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ నాయకులు గుర్రాల రాజ్ విమల్, ధర్నాసి బ్రహ్మానందం, డాలు వెంకట్రావు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** స్థానిక టిడిపి కార్యాలయంలో బాబూజగగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు గోనా వెంకటయ్య, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, ఐటిడిపి మండల కన్వీనర్ గోనా దేవా పాల్గొన్నారు. **అద్దంకి :** పేద,బడుగు, బలహీన వర్గాల అభివద్ధికి బాబూ జగ్జీవన్‌రామ్ కృషి చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. అద్దంకి పట్టణంలోని కట్ట కిందపాలెంలో



జరుగుమల్లిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెలే స్వామి

జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ చిన్ని మురళీకష్ణ, జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, ఉపా దేవపాలన, అద్దంకి లేవీ ప్రసాద్, కొల్లూరి దేవ సహాయం, పూనూరి నరేంద్ర, మున్నంగి భావోజి, విగ్రహ కమిటీ పెద్దలు పాల్గొన్నారు. **చీమకుర్తి :** వైసిపి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూజమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రాదరెడ్డి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు,వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటరావు,పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, నాని,పేరం శ్రీనివాసరావు, యాకోబు, గంగయ్య పాల్గొన్నారు. **మద్దిపాడు :** స్థానిక టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



కనిగిరిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. మండల పరిధిలోని బసవన్నపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, నాయకులు మండవ గోపిచంద్, అబ్బూరి శేషగిరి రావు, రెబ్బవరపు ప్రభాకరరావు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు రజనీకుమారి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకటేశ్వరు, విఆర్ఒలు రమణ, అంకమ్మరావు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** స్థానిక టిడిపి కార్యాలయంలో బాబూజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్, మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి రంపతోటి అంకారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు. టిఎన్‌టియుసి బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి నారాయణస్వామి చౌదరి సోషల్ మీడియా



అద్దంకిలో నివాళులర్పిస్తున్న రోటరీ నాయకులు

కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.**పొదిలి :** యుటిఎఫ్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గూడూరి వినోద్, కరాటపు అశోక్, బూదాల జాన్ ప్రకాష్ , కిన్నెర ప్రేమ్ కుమార్, అశోక్ , జి.కిషోర్ బాప్టిస్ట్ పాలెం సురేష్, వేల్పుల దాసు, రాము, అనిల్, కళ్యాణ్, జడ్సన్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు పిల్లి రమణారెడ్డి, జిల్లా నాయకులు పి.బాల వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై, చవలం వెంకటేశ్వర్లు, బాలకాశిరెడ్డి, వెన్నెల మల్లికార్జున, నాసర్ వలి, దేవ ప్రసాద్, సత్య నారాయణరెడ్డి, శ్రీనివాస రెడ్డి, పోలు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. **దర్శి :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, వైస్‌ఎంపిపి సోము దుర్గారెడ్డి, నాయకులు గోళ్లపాటి అచ్చయ్య, దేవప్రసాద్, నారాయణరెడ్డి, వెంకయ్య, యర్రయ్య, కోటిరెడ్డి పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయ ఆవరణలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి సబ్‌జైలరు వెంకట్రావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు జడ్‌పిటిసి రత్నంరాజు, ఎంఆర్ఐ ప్రసన్న, నాయకులు దేవప్రసాద్, హనుమంతరావు, అచ్చయ్య, జోషి, సుధారాణి, అక్షయ పాల్గొన్నారు **మార్కాపురం :** మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని విహెచ్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి కొనియాడారు. స్థానిక ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కందుల రాజశేఖరరెడ్డి, ఇసిఇ విభాగాధిపతి పుష్పలత, వివిధ విభాగాల అధిపతులు సత్యవాణి, ఆదినారాయణరెడ్డి, పాల్గొన్నారు. **మర్రిపూడి :** మండల పరిధిలోని చిమట గ్రామంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఎం.బసవయ్య, ఎంఎస్‌పి నాయకుడు బి. కిరణ్‌కుమార్, ఎంఇఎఫ్ నాయకుడు కిషోర్‌కుమార్, బి. సుధాకరరావు, ప్రభుదాసు, కె. సుధాకర్, శ్యాంసన్, వినయ్, థామస్, చిన్న పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** స్థానిక టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, శనగా నారాయణరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, షేక్ ఇస్మాయిల్, సుబ్బారావు, వెంకట్రావు, శ్రీనివాస్, వెంగయ్య, కోటయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** పెద్ద దోర్నాల పంచాయతీ కార్యాలయంలో సర్పంచి చిత్తూరి హారిక ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, సచివాలయ కార్యదర్శులు బ్రహ్మాచారి, కృపాచారి, విఆర్ఒ నాయబ్ రసూల్ పాల్గొన్నారు. **దొనకొండ :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంగలేటి దేవానంద్, వార్డు సభ్యులు బొందల రాజు, బట్టు వెంకటేశ్వర్లు, శేఖర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** మండల పరిధిలోని కలికివాయ గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఫిరోజా ఫాతిమా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి పేముల బాబూరావు, గర్నపూడి సుబ్రహ్మణ్యం, పేముల బ్రహ్మయ్య ,జకరయ్య పొనుగోటి ప్రభాకర్, ప్రేమల మల్లికార్జున్, తగరం మహేంద్ర ,తాటిపర్తి సుధీర్ పాల్గొన్నారు. శింగరాయకొండలోని పోలీసు స్టేషన్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ



టంగుటూరులో నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి , షేక్ సలీం బాషా ,కమిటీ సభ్యులు డీకాల విజయానంద్ , రామయ్య ,మనసే బాబు, నరసయ్య ,అంబటి కొండలరావు ,అల్లు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **కనిగిరి :** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమారి చెంచిరెడ్డి, చింతలపూడి తిరుపాలు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** స్థానిక టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మాజీ ఎంపిపి పేముల విజయ నిర్మల, రైతు నాయకుడు దగ్గుమాటి సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు చదలవాడ బ్రహ్మేంద్రం, కొమ్మాలపాటి కృష్ణ, నరాల సోమయ్య, వట్టిగుంట శివాజి, బత్తిన పూర్ణ చంద్రరావు, పాతూరి కోటేశ్వరరావు, పెదబాబు పాల్గొన్నారు.



పెద్దదోర్నాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



మార్కాపురంలో నివాళులర్పిస్తున్న విహెచ్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ హనుమారెడ్డి



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



శింగరాయకొండలో నివాళులర్పిస్తున్న ఎస్ఐ ఫిరోజా ఫాతిమా



అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్‌రామ్

రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు జగజ్జీవన్ రామ్ అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం రాత్రి జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సంధర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత, దళిత, దీనజనుల కోసం జీవితాంతం శ్రమించిన సంస్కరణ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. అందరితోనూ ఆప్యాయంగా బాబుజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలలో జగజ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీజీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ ముందున్నారని చెప్పారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యంగా తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, మాకం జాన్‌పాల్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడిపి కరుణాకర్, తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సన్నెపోగు విజయకుమార్, ఎన్జీవోస్ అధ్యక్షుడగు చేదూరి రవికుమార్, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆలేటి నాగయ్య, నాయకులు కొణతం రాంబాబు, అడిపి సుందర్, కొర్రపోలు జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

